


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


బుధవారం 25 జూన్ 2025 పేజీలు 07


# అర్హత గలప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాల ఫలాలు అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందించాలని రాష్ట్ర ప్రభుత్వ (ప్రభావ) కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి సి.సి.ఎల్.ఎ. కమిషనర్ లోకేష్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టియాన, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందమ్లావు, గృహ నిర్మాణశాఖ ఎడి.గౌతమ్,ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత ఇసుక సరఫలా, భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం, వానాకాలం వ్యవసాయ సాగులో విత్తనాలు, ఎరువుల నిర్వహణ, వనమహోత్సవం - 2025 లక్ష్యసాధన,అయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన,సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు,టి.బి.ముక్త్ భారత్ అంశాలపై




వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. మాట్లాడుతూ రాష్ట్రంలో నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు అందించడమే. లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, ఇందులో భాగంగా అర్హులైన లబ్దిదారులు మంజూరు స్వరాలను బట్టీరులకు అందించడం జరిగిందని,భారీ వర్షాలు ప్రారంభం కాకముందే లబ్దిదారులు ఇండ్ల గ్రౌండ్, మేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం ఇదిగేలా చర్యలు తీసుకోవాలని, ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మొక్కలను పంపిణీ చేసి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో నిర్దేశించిన 15 కోట్ల మొక్కలు నాటే కార్యక్రమం 100 శాతం పూర్తి నేయాలని తెలిపారు. పంట సాగులో ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, అవసరమైన మేరకు జిల్లాల వారీగా కేటాయించడం జరుగుతుందని, మండల ప్రత్యేక అధికారులు ఫర్టిలైజర్ షాపులకు సందర్శించి బిల్వలు, విక్రయాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు బయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 1 లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగేలా లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, వంట బాధంపై రైతులకు అవగాహన కల్పించి సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ( మిగితా...2లో )

ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు

# పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**ఆసిఫాబాద్ ప్రతనిధి,జూన్ 24, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి సి.సి.ఎల్.ఎ. కమిషనర్ లోకేష్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టియాన, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు,గృహ నిర్మాణ శాఖ ఎం.డి.వి.సి.గౌతం,అటవీ అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల వేగవంతం, ఉచిత ఇసుక సరఫరా, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, వానాకాలం సీజన్ విత్తనాలు, ఎరువుల నిర్వహణ, వనమహోత్సవం -2025 లక్ష్యసాధన, ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, టి.బి.ముక్త్ భారత్- టి.బి. వ్యాధి నిర్మూలన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, గృహ నిర్మాణ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ( మిగితా...2లో )

లబ్ధిదారుల స్థితిగతులను

# పరిశీలిస్తున్నాం

**- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా**


**ఆదిలాబాద్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :**



రాష్ట్రం ప్రభుత్వం అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మండల స్థాయి అధికారులతో లబ్ధిదారుల స్థితిగతులపై పరిశీలన చేసి ఇండ్లు మంజూరు చేయడం చేయడం జరుగుతుందనీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో పలు అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో వన మహొత్సవం- సన్నాహక కార్యక్రమాలు,ఇందిరమ్మ ఇళ్లు,ఎరువుల లభ్యత,ఆయిల్ పామ్ - విస్తరణ,సీజనల్ అనారోగ్యం - టి బి ముక్త్ భారత్,భూ భారతి వంటి వాటిపై మాట్లాడారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం సంబంధించి జిల్లా వ్యాప్రంగా నిర్వహించిన సర్వే ఆనంతరం ఎల్1/ఎల్ 2/ఎల్ 3 లబ్దిదారుల అర్హతను ధృవీకరించుటకు మండల స్థాయి అధికారులతో లబ్దిదారుల స్థితిగతులను పరిశీలన చేయడము జరిగిందనీ తెలిపారు.పరిశీలించిన జాబితాను గ్రామ పంచాయితీలో ప్రదర్శించడం జరిగిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించినందున ఎల్1 సంఖ్యను బట్టి ప్రతి మండలానికి,గ్రామానికి లక్ష్యము నిర్దేశించామని తెలియజేశారు.ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రతిపాదించబడిన లబ్దిదారుల జాబితాను మండల స్థాయి అధికారులు పరిశీలించి, అర్హులైన లబ్దిదారుల జాబితాను గ్రామ పంచాయతీలలో ప్రదర్శించడం జరిగిందనీ వివరించారు. ( మిగితా...3లో )


# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వేగం పెంచాలి, వనమహొత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వేగం పెంచాలని, వనమహొత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం



హైదరాబాద్ డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సమక్షంలో జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వనమహొత్సవ కార్యక్రమంలో లక్ష్యంగా తీసుకున్న మొక్కల నాటింపునకు సిద్ధంగా ఉండాలని, భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని, టిబి నిర్మూలనకు టిబి ముక్త భారత్ లక్ష్యం సాధించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 69.55 లక్షల మొక్కల నాటే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించామని, గ్రామాల్లో ఖాళీ ప్రదేశాల్లో గుంతలు తవ్వించి మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. వానాకాలం దృష్ట్యా ఎరువుల కొరత లేకుండా మండల స్థాయిలో నిల్వలపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ పూర్తయిన వెంటనే గ్రౌండింగ్ చేసి, యాప్‌లో నమోదు చేయాలని అధికారులను సూచించారు. వర్షాకాల వ్యాధుల నివారణకు వైద్య బృందాలు, ఫాగింగ్, ఆయిల్ బాల్స్, గంభూషియా చేపల వాడకం, ఫ్రైడే డ్రైడే వంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు సిద్ధంగా ఉంచాలని, అధిక డెంగ్యూ కేసులు వచ్చిన ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. భూభారతి రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించామని, మిగిలిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి అవసరమైన నోటీసులు సిద్ధం చేయాలని సూచించారు. సి ఎం ఆర్ రైస్ వేగవంతంగా పూర్తి చేసేలా తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పీ సీఈవో గోవింద్, డీపీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ డీఆర్‌డీవో నాగవర్ధన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**మొదటి పేజీ తరువాయి...**

భూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా మొదటి విడతలో రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను ఎంపిక నేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, 3వ విడతలో ఉమ్మడి జిల్లాలో ఒక మండలం చొప్పును, 3వ విడతలో అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, ఇందులలో 2 లక్షల 48 వేల సాదానమా దరఖాస్తులు రాగా, ఆర్.ఓ.ఆర్. సమస్యలు, పట్టాల మార్పిడి వంటి వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించే విదంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి విష జ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, ఫ్రైడే డ్రైడే, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు, వసతిగృహాలు, మున్సిపాలిటీలు ఇతర అన్ని ప్రాంతాలపై దృష్టి సారించాలని, వ్యాధులు ప్రభావిత ప్రాంతాలలో ఫాగింగ్, అయిల్ బాల్స్ పిచికారీ చేయాలని తెలిపారు. టీ బి. ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలలో ప్రభావిత ప్రాంతాలలో 100 రోజుల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి చికిత్స అందించాలని తెలిపారు. టి.టి. నివారణలో భాగంగా నిరంతరం పర్యవేక్షిస్తూ కా ర్య క్ర మా లు చేపట్టాలని తెలిపారు. రాష్ట్రంలోని 64 ప్రభుత్వ వైద్య కళాశాలలను పర్యవేక్షణ కమిటీ సభ్యులు సందర్శించి స్థితిగతులను పరిశీలిస్తారని, రోగుల సంక్షేమం, విద్యా సంవత్సరం అంశాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. శాఖల వారిగా రోజు వారీ కార్యక్రమాలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రముఖుల సమావేశాలలో మొదటగా చెట్లు నాటే కార్యక్రమం ప్రారంభించాలని, అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలు ఎక్కువగా వాటి జంతువులకు ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపాడు. "ఏక్ పేడ్ మా 'తే నామ్'లో భాగంగా పాఠశాలలల్లో విద్యార్థినీ, విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



రాష్ట్ర జటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ, ఖాళీ స్థలాలను గుర్తించి మొక్కలు నాటాలని, సకాలంలో వీటిని అందించాలని, టి.జి.ఎఫ్.ఎం.ఐ.ఎస్. వెబ్సైట్లో జియో-కోబస్టినేల్ చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వివిధ భూ సమస్యలపై అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులతో సరి చూసి సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వన మహోత్సవం క్రింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సాధించేలా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వానాకాలం సీజన్ లో విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ప్రతిరోజు పర్యవేక్షించడం ఇరుగుతుందని తెలిపారు. జిల్లాలో అయిల్ ఫామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించే విధంగా రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. వానకాలం సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివ్ అశిష్ సింగ్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ హరీష్ రాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి నల్పన, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శివాజీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల పంట పెట్టుబడికి వెన్నుదన్నుగా

# రైతు భరోసా నిధులు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,జూన్ 24,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో జరిగిన రైతుభరోసా సంబరాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం రైతులతో మాట్లాడారు. హైదరాబాదులోని రైతునేస్తం వేదిక నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రితో పాటు,




ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మల్ గ్రామీణ మండలంలోని న్యూ పోచంపాడ్ గ్రామ రైతు వేదికలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా పథకం ద్వారా విత్తనాలు, ఎరువులు, యాంత్రికరణ పనుల కోసం అవసరమైన పెట్టుబడి సహాయం అంది రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 1లక్ష 85 వేల 116 మంది రైతుల ఖాతాల్లో 260కోట్ల 80లక్షల నిధులు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 2 లక్షల 30 వేలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని, భారీ వర్షాలు ప్రారంభం కాకముందే లబ్ధిదారులు ఇండ్ల గ్రౌండ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తూ సీనరేజీ చార్జీలను రద్దు చేసిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి చేసుకోవాలని, ఇప్పటివరకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో నిర్మాణ పనుల ఎం. బి. రికార్డులు నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2.0 క్రింద 1 లక్ష 13వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుండి కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మొక్కలను పంపిణీ చేసి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకుని నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలలో పంట సాగులో ఎరువుల లభ్యతపై సమీక్ష నిర్వహించుకోవాలని, జూలై వరకు అవసరమైన నిల్వలు అందుబాటులో




ఉందని, అవసరమైన మేరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని, ఎరువుల నిల్వలపై ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సంవత్సరం 1 లక్ష 25 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగేలా లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, పంట లాభంపై రైతులకు అవగాహన కల్పించి సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి చట్టం లో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, సాదా బైనమా, ఆర్ ఓ ఆర్ సమస్యలు, పట్టాల మార్పిడి వంటి వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి విష జ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. టి. బి. ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలలో ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి చికిత్స అందించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని



రెండు నియోజకవర్గాలలో మొదటి విడతగా 5 వేల 598 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 1 వేయి 500 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, బేస్ మెంట్ స్థాయి వరకు పూర్తి చేసిన లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఉచిత ఇసుకను అందిస్తున్నామని తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలోని 14 మండలాలలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వివిధ భూ సమస్యలపై 4 వేల 111 దరఖాస్తులు వచ్చాయని, ఇట్టి దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి నోటీసులు జారీ చేసి విచారణ జరిపి త్వరగా పరిష్కరించినందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వన మహోత్సవం క్రింద ఈ సంవత్సరం జిల్లాకు నిర్దేశించిన 51 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వి. ఐ.పి. ప్లాంటేషన్ కొరకు ప్రతి మండలంలో స్థలాలను గుర్తిస్తున్నామని, శాఖల వారీగా ప్రతిరోజు మొక్కలు నాటేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వానాకాలం సీజన్ లో విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని, అధిక ధరలకు విక్రయించకుండా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాకు 1000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకు చర్యలు చేపట్టడంతో పాటు వానకాలం సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టి. బి. ముక్త్ భారత్ లో భాగంగా రక్త పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు, గృహ నిర్మాణ శాఖ పి. డి. వేణుగోపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని తహశిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.



ఇందిరమ్మ ఇండ్లు, రేషన్కార్డుల కొరకు చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని కర్ణమామిడి గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, గదులు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏక రూప దుస్తుల అందించాలని తెలిపారు. నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మూత్రశాలలు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణపై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడి బయట ఉన్న పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల స్థితిగతులను పరిశీలిస్తున్నాం

## - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మొదటి పేజీ తరువాయి...

ఈ ఎంపికలో వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, పాకీ పనివారు, భూమి లేని నిరుపేదలను గుర్తించి మంజూరుకి ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని,ఈ పథకం గురించి ఇంతవరకు ఎటువంటి ఆక్షేపణలు రాలేదన్నారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఒకవేళ ఈ ఎంపిక ప్రక్రియలో ఇందిరమ్మ కమిటీలు, సిబ్బంది, అధికారులు ఏమైన తప్పులు చేసిన, అక్రమాలకు పాల్పడిన సదరు వ్యక్తుల పై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం ఇందిరమ్మ ఇళ్లు.. 9087 మంజూరు అయ్యాయని,ఇందులోమార్కవూట్: 4439,బి ఎల్ స్టేజ్ .748ఆర్ ఎల్ స్టేజ్ :80ఆర్ సి స్టేజ్:12 ఉన్నాయని వివరించారు. ఇందుకు 8 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు భరోసా సంబరాలు

**బేల, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

వానాకాలం పంటల సాగు కోసం రైతుభరోసా నిధులు విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 'రైతు పండుగ'



పేరుతో సంబరాలు నిర్వహించింది. మంగళవారం మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్,ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావ్, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్ మాట్లాడుతూ 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదును బదిలీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల గుండెల్లో నిలిచిపోతారన్నారు. రైతుభరోసా పథకాన్ని రేవంత్ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఎలాంటి పరిమితులు,షరతులు విధించకుండా వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న మొత్తం విస్తీర్ణానికి పెట్టుబడి సాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సామ రుపేష్ రెడ్డి, వామన్ వంకాడే, గన్ శ్యామ్, శంకర్ బొక్రె, సాగర్, కన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కామర్స్ సమావేశంలో డాక్టర్ కాంపల్లి శంకర్ పేపర్ ప్రజెంటేషన్

## - తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ఆరవ వార్షిక సమావేశంలో - వికసిత్ భారత్ ఏ 2047 ట్రాన్స్ఫర్మేటివ్ రోల్ ఆఫ్ కామర్స్ లో భాగంగా - బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి హాజరైన కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్.

**బెల్లంపల్లి, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ మంగళవారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో జరిగిన కామర్స్ సమావేశంలో పరిశోధన పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ఆరవ వార్షిక సమావేశం సందర్భంగా వికసిత్ భారత్ 2047 ట్రాన్స్ఫర్ వే టు రూల్ ఆఫ్ కామర్స్ అనే ప్రత్యేక సదస్సును నిర్వహించారు. తెలంగాణ విశ్వవిద్యాలయ కామర్స్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రిన్సిపాల్ మరియు కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ హాజరయ్యారు. టూరిజం మీట్స్ ఫైనాన్స్.. గ్రీన్ ఇన్వెస్ట్మెంట్స్ ఫర్ ఏ సస్టేనేబుల్ ఫ్యూచర్ అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. పర్యాటక రంగం.. ఆర్థిక రంగం.. పెట్టుబడి రంగం.. స్థిరమైన భవిష్యత్తు అనే అంశాల మేళవింపుగా పలు విషయాలు చర్చించారు. ఆయన ప్రస్తావించిన ఆయా విషయాలను ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్ట రెడ్డి, తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు, రిజిస్టర్ ప్రొఫెసర్ మాదారపు యాదగిరి, డీన్ మరియు హెడ్ గోపిశెట్టి రాంబాబు ప్రొఫెసర్ పురుషోత్తం రావు, ప్రొఫెసర్ చెన్నప్ప ప్రొఫెసర్ రవికుమార్ జాస్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. రాజ్ కుమార్, డాక్టర్ జి శ్రీనివాస్, ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు యూనివర్సిటీ బోధన సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా నిధులు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**గుడిహత్నూర్,జూన్ 25 సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా డబ్బులను రైతులు తమ వ్యవసాయం భూమిలో పెట్టుబడి పెట్టి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం మండలంలోని సీతాగొంది లోని రైతు వేదికలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమానికి ఆయన హాజరై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ సందేశాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం పంట పెట్టుబడి కోసం జిల్లాలోని ప్రతి రైతు ఖాతాలో రైతు భరోసా సాయం జమ చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ రైతు భరోసా డబ్బులతో విత్తనాలు, ఎరువులు, మందులు కోనుగోలు చేసి మంచి దిగుబడులు సాధించాలన్నారు. రైతు పండుగ లొ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు తమ ఖాతాలో జమ చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, మండల ప్రత్యేక అధికారి సునీత, తాహసిల్దర్ కవిత రెడ్డి, మండల వ్యవసాయ అధికారి భగత్ రమేష్ కుమార్, పంచాయితీ సెక్రటరీలు రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని

# కఠినంగా శిక్షించాలి

## - బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షులు అశోక్

**వాంకిడి ,జూన్ 24,సూర్య మేజర్ న్యూస్ :** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో అలాగే ఖమ్మం జిల్లా వైరా మండలం సిరిపురం గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలపై దాడులు చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని భార తీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని జత్వాన్ వద్ద విహారలో విలేకరుల సమావేశం నిర్వహించి పలువురు మాట్లాడారు. ఇలాంటి దుశ్చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. దేశ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాల్సి మహానీటిని అవమానించడం క్షమించరాని నిదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన ాభావా దెబ్బతీయటమే లక్ష్యంగా అగ్రవర్ణాల వారు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్, సమతా సైనిక ం జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్, మండల భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్, రోషన్, మనోజ్, రమేష్, నూతన్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - డాక్టర్ కిరణ్ కుమార్.

**అదిలాబాద్(ఇచ్చోడ),జూన్24,సూర్య మేజర్ న్యూస్ :**

కాలని వాసులు తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం డ్రై డేలో భాగంగా సుభాష్ నగర్ కాలనీ లో మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళు ్ల,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో




దోమల లార్వా లను గుర్తించి పారబోశారు. అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల కాలోని వాసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రశాంత్ రాథోడ్ కైలాష్, సుజాత విజయలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతుల జీవితం భూమితో ముడిపడి ఉంది

**- వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది.**

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
రైతుభరోసా పథకంలో వానాకాలం పంట సాగు కొరకు రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాలకు దాదాపు 70 లక్షల మంది రైతుల ఖాతాలలో 9 వేల కోట్ల రూపాయలు విజయవంతంగా జమ వేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, ఇతర రాష్ట్ర మంత్రులు, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందనావు లతో కలిసి రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో గల 1 వేయి 600 రైతు వేదికలలో జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులు, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రైతుల జీవితం భూమితో ముడిపడి ఉందని, వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గత సంవత్సరం ఆగస్టు 15వ తేదీన రైతు రుణమాఫీ కార్యక్రమం ద్వారా 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు అందించి రుణ విముక్తులను చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల పరిధాన్యం ఉత్పత్తి జరిగిందని, ప్రజా ప్రభుత్వ పాలనలో దళారుల నుండి విముక్తి కలిగించేందురు కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ వేయడం జరిగిందని, సన్నరకం వడ్లు




పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అందించడం జరిగిందని తెలిపారు. సంవత్సర కాలంలో దాదాపు 60 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి ఎల్.బి. స్టేడియం వేదికగా నియామక పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. 18 నెలల కాలంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు రుణమాఫీ, పంట కొనుగోలు, సన్నరకం వడ్లకు బోగస్ లలో మొత్తంగా 1 లక్షా 4 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. వంబ సాగులో సేంద్రియ వ్యవసాయాన్ని అమలు చేసి ఆరోగ్యకరమైన వంట దిగుబడితో ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అవసరమైన పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, తద్వారా ఉచిత విద్యుత్ అందడంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. గిరిజన రైతుల సంక్షేమం కోసం ఇందిరా సౌర గిరి జల విధానం పథకాన్ని రాష్ట్రంలో అవిష్కరించడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆర్థిక చేయూత ఇస్తూ ఒక సంవత్సరంలో 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ,



విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారు చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ క్రింద స్వయం సహాయక సంఘాల మహిళలకు అవకాశం కల్పించి అదనపు ఆదాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. మహిళల ఆధ్వర్యంలో దాదాపు 1000 నూతన బస్సులను ప్రారంభించడం. జరిగిందని తెలిపారు. మహిళలతో రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల ఐ.కె.పి. కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, స్వయం: సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు నిత్యావసర సరుకులు, తాజా కూరగాయలు, పండ్లు, పాలు, గ్రుడ్లు, అందించేందుకు మహిళల ఆర్థికాభివృద్ధికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద పేద రైతులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. వరితో పాటు లాభదాయకమైన పంటలు సాగు చేయడం, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించి ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి తెలంగాణరాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరై మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. రైతు నేస్తం ద్వారా రైతులకు వంట సాగులో మెళకువలు అందించడం జరుగుతుందని, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంట వివరాలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, మండల వ్యవసాయాధికారి సుధాకర్,వ్యవసాయ విస్తరణాధికారి అరుణ్కుమార్, సాంకేతిక ఎ.ఓ. శ్రీనివాస్,సంబంధిత అధికారులు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి విలేకరుల ఆందోళనకు టిడబ్ల్యూజెఎఫ్ మద్దతు

**...జర్నలిస్టుల పై కాగ్రెస్ నాయకుని అనుచితవాక్యలను ఖండిస్తున్నాం**

**... టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు**

**మందమర్రి,జూన్ 24,సూర్య మేజర్ న్యూస్**
మందమర్రి విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రెస్ క్లబ్ సభ్యులు చేపట్టే ఆందోళనకు టిడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు తెలిపారు. మంగళవారం మందమర్రి పట్టణంలో ప్రెస్ క్లబ్ ముందు స్థానిక విలేకరులు నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన నిరసనలో అ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామర వెంకటస్వామితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా




మిట్టపల్లి మధు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై తరచుగా భౌతిక దాడులు జరుగుతున్నాయని, విలేకరులకు రక్షణ కరువైందని అన్నారు.విలేకరులు ఐకమత్యంతో ఉండి దాడులను ఎదుర్కోవాలని ఆయన సూచించారు. సంఘటితంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. జిల్లాలో విలేకరులకు తమ సంఘం అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ కోశాధికారి సబ్బని భాస్కర్, నాయకులు బి సుమన్. ఏ,సురేష్,శానాగొండ శ్రీనాథ్ ,ఎన్ సతీష్ ,వీరస్వామి సురేందర్, జాగిరి రాజేష్,స్థానిక విలేకరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

**కెరమెరి ,సూర్య మేజర్ న్యూస్:**
కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ప్రవేశపెట్టింది కేసీఆర్ ప్రభుత్వం అని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని కెరమెరి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం 52 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి



షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి దుర్పతాబాయి తాజా మాజి ఎంపీపీ పెందూర్ మోతిరామ్ తాజా మాజీ వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం టిఆర్ఎస్ నాయకులు ఎస్ కె యునుష్ తాసిల్దార్ భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం తిర్యాణి మండల అధ్యక్షుడు చిత్తూరు సాగర్ అన్నారు. రైతు బరోసా సంబరాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలు తో పాటు రైతాంగ ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు తిర్యాణి మండలంలో 76,77 మంది రైతులు ఉండగా 14 కోట్ల రైతు భరోసానిధులు వారి వారి ఖాతాలో జమైనట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ పనులు ఆరంభమయ్యే సమయంలో రైతులకు రైతుబంధు భరోసా అందించి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర రైతంగాని ఆదుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, బొల్లం శంకర్, పులి కొమురయ్య, మండల యూత్ అధ్యక్షులు పున్నం కుమార్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పెరుమండ్ల రంజిత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన గ్రామాల అభివృద్ధికే పీఎం జుగా

**వాంకిడి ,జూన్ 24,సూర్య మేజర్ న్యూస్ :**
గిరిజన గ్రామాల అభివృద్ధి కోసమే పి ఎం జుగా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని వెలిగి గ్రామంలో పిఎమ్ జుగా పథకంపై గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గిరి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్య, ఆరోగ్య, జీవనోపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వచ్ఛమైన నీరు, విద్యుత్, రోడ్ల కనెక్టివిటీ, మొబైల్ ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిపి ప్రత్యేక అధికారి శైలేందర్, గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం నారాయణ మూర్తి, ఎస్ ఆర్ పి రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నితీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## దళిత మహిళ వృద్ధురాలిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి - మాదిగ హక్కుల దండోరా

**బెల్లంపల్లి, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:**

దళిత మహిళ వృద్ధురాలు కొత్తూరు పోసమ్మ పై దాడి చేసిన తొంగల సత్తమ్మ, తొంగల కృష్ణ,తొంగల మల్లేష్ లపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి దుండగులను కఠినంగా శిక్షించాలని మాదిగ హక్కుల దండోరా నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలో గత 50 సంవత్సరాలుగా కొత్తురి పొసమ్మ అనే దళిత ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక వృద్ధ మహిళా తన



భూమి సర్వే నంబర్ 87 బెల్లంపల్లి కన్నాల గ్రామ శివారులో గల తన భూమిలో గత 2 రెండు రోజుల నుండి పత్తి విత్తనాలు వేస్తున్న సమయంలో 20వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో తొంగల మల్లేష్, అతని భార్య తొంగల సత్వామ్మ, వారి కుమారుడు తొంగల కృష్ణలు నా భూమి మీదకు వచ్చి భూమి నాది ఈ భూమిలోకి నువ్వెందుకు వచ్చావే మాదిగ దానా అని నానా భూతులు తిడుతూ దాడి చేయడానికి ప్రయత్నించాడన్ని మాదిగ హక్కుల దండోరా ఖండిస్తుంది. ఈ భూమి నాది నేను గత 50 సంవత్సరాల నుండి చేసుకుంటున్నాను, మీరెందుకు వస్తున్నారు అని అనగా గొడవ చేసి వెళ్ళిపోయారు.మళ్ళీ మరిసటి శనివారం యదావిధిగా విత్తనాలు వేస్తున్న సమయంలో మళ్ళీ తొంగల, మల్లేష్ భార్య తొంగల సత్తమ్మ, వారి కుమారుడు తొంగల కృష్ణ వచ్చి కులం పేరుతో మాదిగ అని చెప్పుకోలేని నానా బూతులు తిడుతూ నీకు సిగ్గులేదా అని తిడుతూ వృద్ధ దళిత మహిళ పోసమ్మ మీద విచక్షణ రహితంగా రక్తాలు కారేలా దాడి చేసి జాకెట్ చించి, చంపే ప్రయత్నం చేసిన తొంగల మల్లేష్, తొంగల సత్తెమ్మ, తొంగల కృష్ణల పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు హత్య యత్నం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ దేశంలో, రాష్ట్రంలో దళిత బలహీన అణగారిన వర్గాల పైన నిరంతరం దాడులు జరుగుతున్నాయి. మహిళలను మానభంగాలు చేస్తూ హత్యలు చేస్తున్నారు. కొన్ని చోట్ల గుడిలోకి కూడా రానివ్వడం లేదు. గుడిలోకి వెళితే దాడులు చేయడం, గ్రామ బహిష్కరణ చేయడం జరుగుతున్నాయి. రాష్ట్రంలో దేశంలో ఇంత ఘోరమైన దురాగతాలు జరుగుతున్నప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మిన్నకుండి పోవడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మా దళిత అణగారిన పీడిత వర్గాల కోసం కఠిన తరమైన చట్టాలను రూపొందించి వెంటనే శిక్షలు పడేలా చేయాలని మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేసింది అన్నారు.ఈ కార్యక్రమంలో గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కుషణపల్లి నారాయణ రాష్ట్ర సీనియర్ నాయకులు,ఆకునూరి రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇడిగిరాల ప్రసాద్ జిల్లా కార్యదర్శి, గొగర్ల శేఖర్ నియోజక వర్గ చెరికల ఇంచార్జి, కలువల అనిల్ కుమార్ మాదిగ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..జిల్లా కలెక్టర్ రాజర్షి షా
## జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ

**ఆదిలాబాద్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :** ఆదిలాబాద్ జిల్లాలో యువత మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటికి బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం అదిలాబాద్ కలెక్టర్ కార్యాలయంలోని ఫ్రీడమ్ పార్కులు ఆయా శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటారు.అంతకుముందుజిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ - నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు నిర్వహించి ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదక పదార్థాలకు బానిసలుగా మారకూడదనీ, ఇది వారి భవిష్యత్తును నాశనం చేస్తుందనీ అన్నారు. డ్రగ్స్ అనే మహమ్మారిని సమాజం నుండి నిర్మూలించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన పెంచడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ద్వారా సందేశాత్మకంగా చైతన్యం కల్పించాలని కోరారు.ఇందులో ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, జడ్పీ సి ఈ ఓ,డి ఆర్ డి ఏ పి డి,డి ఎం హెచ్ ఓ ,డి డబ్ల్యూ ఓ,టి బి అధికారి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్టాప్-డయేరియా కార్యక్రమాన్ని పకడ్బంధీగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జూన్ 24,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో స్టాప్-డయేరియా కార్యక్రమాన్ని పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.హరీష్ రాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్‌లతో కలిసి స్టాప్-డయేరియా సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జూలై 31వ తేదీ వరకు చేపట్టిన స్టాప్-డయేరియా కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. అతిసార వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని, ఆహారం తీసుకునే సమయంలో తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, పిల్లలు తల్లిపాలు త్రాగకపోవడం, వాంతులు అధికంగా కావడం, తరుచుగా మల విసర్జన, అనారోగ్యానికి గురి కావడం, అపస్మారక స్థితి, జ్వరం ఉండటం, వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఇతర అనారోగ్య లక్షణాలు గుర్తించినట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్ళి సరైన సమయంలో వైద్య సేవలు పొందాలని తెలిపారు. స్టాప్-డయేరియా కార్యక్రమంలో భాగంగా ఓ.ఆర్.ఎస్., జింక్ కార్నర్లు ఏర్పాటు చేయడం, 5 సం.ల లోపు పిల్లలలో అతిసార వ్యాధిని నిర్మూలించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, వైద్యాధికారులు డా. కృపాబాయి,డా.ప్రసాద్, డా.సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రైతు వేదికలో

## అంబరాన్నంటిన రైతుల సంబరాలు

**మావల జూన్ 24,సూర్య మేజర్ న్యూస్**

మావల మండల కేంద్రంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా సంబురాలను కాంగ్రెస్ శ్రేణులు రైతులతో కలిసి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు,బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు భరోసాని కొండలకు, బండలకు, గుట్టలకు, పుట్టలకు, రైతు బందు వేసింది, కానీ ప్రజా ప్రభుత్వం నేడు నిజమైన సన్నకారు రైతంగానికి గత ప్రభుత్వం మోపి పోయిన అప్పుల భారాన్ని ఒకవైపు మోస్తూనే రైతు కండ్లల్లో ఆనందాన్ని నింపాలని చెప్పింది చెప్పినట్టుగా ఎకరానికి 6 వేళ చొప్పున 9 రోజుల్లో 9 వేళ కోట్లు రూపాయలను ఒక కోటి 49 లక్షల 39 వేళ 111 ఎకరాలకు రైతు భరోసా వేసిన రైతు సంక్షేమ రత సారధి రేవంత్ రెడ్డి అని అన్నారు.ఇందులో జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు శ్రీధర్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పరమేశ్వర్, నవీన్ రెడ్డి మండలంలోని వివిధ గ్రామాల రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న చలో కమిషనర్ కార్యాలయం

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్**

పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 27న చలో కమిషనర్ కార్యాలయంముందుధర్నాను జయప్రదం చేయండి సిఐటియు మండల కన్వీనర్ కుటికెల ఆనంద్ రావు పిలుపునిచ్చారు మంగళవారం విలేకరులసమావేశంలోమాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు రాక చాలా దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని గత సంవత్సరం కాలంగా పంచాయతీ ఉద్యోగులకు వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు సందర్భంగా 14 డిమాండ్ ను పరిష్కరించి ఉత్తర్వులు జారీ చేస్తానని నెలరోజులోవాటిని పరిష్కరిస్తామని పట్టించుకున్న పాపాన పోలేదని వేతనాలు ఏ అధికారిని అడిగిన సరైన సమాధానం లేదని అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 27న చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టామని ఈలోపు ప్రభుత్వము అంగీకరించిన డిమాండ్స్ పై ఉత్తర్వులు జారీ చేయాలని లేనియెడల 51 జీవో సవరణంచాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని పిఏప్ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం 15 లక్షలు అమలు చేయాలని కోరుతూ తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులందరూ ఈనెల 27న చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



## రైతు భరోసా విజయోత్సవ సభపై తీవ్రంగా విమర్శించిన బి.ఆర్.ఎస్.వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్

**బెల్లంపల్లి, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏం చేసింది అని ఏం ముఖం పెట్టుకుని విజయోత్సవ సంబరాలు చేస్తున్నారు అని తీవ్రంగా విమర్శించారు. ఈ సంబరాలు స్థానిక సంస్థల ఎన్నికలు నడపడానికి ఈ యొక్క బూటకం అని ప్రజలను మభ్య పెట్టడం కోసం మాయమాటలతో ప్రజల్ని, రైతులని మళ్ళీ మోసం చేయడం కోసం రైతు భరోసా సంబరాలు చేసుకోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రైతుబంధు పథకం 11 సార్లు 80 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రైతుబంధు పథకం ద్వారా డబ్బులు చెల్లించడం జరిగింది. ఆనాడు కరోనా సమయంలో కూడా ఎమ్మెల్యేల జీతాలు కూడా బందు పెట్టి రాష్ట్ర ఆర్థిక సంక్షోభ పరిస్థితులు ఇబ్బందిగా ఉన్న కూడా రైతు బంధు పథకాన్ని ప్రతి సంవత్సరం రైతులకు డబ్బులు చెల్లించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఈనాడు రైతులకి బేడీలు వేసినందుకా ఈ రైతు భరోసా విజయోత్సవ సంబురాలు, సన్న వడ్లకు బోనస్ ఇవ్వనందుకా, గత రెండుసార్లు రైతు భరోసా ఎగ్గొట్టినందుకా, రైతులకు సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తాను అని చెప్పి 12 వేల రూపాయలకు కుదించి మాయ మాటలు చెప్పినందుకా,రైతులకు ఇచ్చిన మాటలను ఎగొట్టినందుకా,రైతు బీమా పథకాన్ని పూర్తిగా ఎత్తివేసినందుకా,దుర్మార్గపు కాంగ్రెస్ పాలనలో 500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా ఈ రైతు భరోసా విజయోత్సవ సంబరాలు,ఆనాడు కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా రైతులకు రుణమాఫీ చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 60 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు తక్షణమే క్షమాపణ చెప్పండి ఏ ముఖం పెట్టుకొని,ఈ విజయోత్సవ సభలు ఎందుకు సంబరాలు చేస్తున్నారని మంచిర్యాల జిల్లా టిఆర్ఎస్వి బడికల శ్రావణ్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## రైతు భరోసా పై అన్నదాతల హర్షం

### - బేల మండల కేంద్రంలో ప్రభుత్వ ప్లెక్సికి పాలాభిషేకం

**ఆదిలాబాద్ ప్రతినిధి (బేల) సూర్య మేజర్ న్యూస్**

ఖరీఫ్ లో అన్నదాతల కష్టాలను గురి తిరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం అనుకున్నట్లుగానే రైతుకు భరోసా డబ్బులు ఇచ్చి వారికి భరోసాగా నిలిచింది. ప్రభుత్వం సరైన సమయంలో అన్నదాతలకు రైతు భరోసా డబ్బులు ఇవ్వడంతో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే అన్నదాతలు ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం బేల మండల కేంద్రంలో తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతులకు రైతు భరోసా ఇచ్చినందుకు యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం సీఎం రేవంత్ రెడ్డి తోపాటు మంత్రులు ప్రభుత్వ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ప్రతిపక్షాలు ప్రజా పాలన ప్రభుత్వం పై ఎన్ని ఆరోపణలు చేసిన అన్నదాతలకు అనుకున్నట్లుగా రైతు భరోసా పథకంలో డబ్బులు వేసి వారికి అండగా నిలిచిందని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు కానిపోని ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లోనూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అండగా ఉంటుందని పేర్కొన్నారు ఆదిలాబాద్ నియోజకవర్గ రైతులకు ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పూర్తి భరోసా ఉంటుందని తెలిపారు.ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏకైక పార్టీ రైతులను ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

# రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాలో జమ

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల పాలాభిషేకం

**నిర్మల్ జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:** రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాలో జమ చేయడాన్ని హర్షిస్తూ నిర్మల్ నియోజకవర్గం లోని ఆయా మండల కేంద్రాలతో పాటు నిర్మల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మంగళవారం రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని కొనియాడారు. సంబురాలు జరుపుకున్నారు రైతులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.బాణసంచా కాల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ ఏర్పడ్డాక అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ



కార్యక్రమంలో నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమా భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, వివిధ మండల పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, బొల్లోజి నర్సయ్య, మధుకర్ రెడ్డి, ఓడ్నాల రాజేశ్వర్, భుజంగా శ్రీనివాస్ రెడ్డి, తక్కల సాగర్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ్రు రాంరెడ్డి, పీసీసీ సభ్యులు సాదా సుదర్శన్, రఘునందన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఈటల శ్రీనివాస్, మొహమ్మద్ రఫీ, అల్లు పోతారెడ్డి, రాథోడ్ సంతోష్, కాలగిరి గంగారెడ్డి, ఏనుగు లింగారెడ్డి, రాజమొహమ్మద్, రొద్ద మారుతి, విలాస్ రావు, నవీన్, అంబేకర్ ప్రసాద్, రాజనరసింహ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, కుంట పద్మకర్, విలాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మారుపేర్ల మార్పుపై యూనియన్ల నిర్లక్ష్యం

**నస్పూర్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణిలో మారుపేర్ల మార్పుపై, యూనియన్లు నిర్లక్ష్యంగా ఉన్నాయని, మారుపేర్ల బాధితులు అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్లో 20 మంది, మారుపేర్ల బాధితులు, హాజరైనారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారుతున్న మాసమస్య మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చిన, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన, ఇప్పటి వరకు మారుపేర్ల మార్పుపై స్పందించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ, కార్మిక యూనియన్లు అందరు, పరిష్కరిస్తామని చెప్పడం తప్ప ఏమీచేయడం లేదన్నారు. కార్మిక సంఘాలు కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఇక పోరాటం చేయక తప్పదని ఈ నెల27 చలో కొత్తగూడెం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారుపేర్ల బాధితులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ గౌడ్, రాజయ్య, సంతోష్, హరిష్, వెంకటేష్, శ్రావణ్, సుధాకర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# లంచాలు ఇచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లు - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**కాగజ్నగర్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో, అవినీతి అక్రమాలు జరిగాయని,అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వకుండా, లంచం ఇచ్చిన వారికే ప్రాధాన్యత ఇచ్చారని బిఆర్ఎస్ నాయకులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. అధికారులు గ్రామ స్థాయిలో సర్వే చేయకుండానే లబ్దిదారులను ఎంపిక చేస్తున్నారని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా సెలెక్ట్ చేశామని చెప్పడం దారుణమన్నారు. ఇపుడు పేదల సమస్యలు కాంగ్రెస్ నాయకులు, అధికారులు తీరుస్తారా? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీరుస్తుందా? అని ప్రశ్నించారు. ప్రజలు ఓట్లు టెక్నాలజీకి వేయలేదని, రేవంత్ రెడ్డికి వేశామని అందుకే కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రోజు మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలోని వార్డు నెం.1 లో గుంటూరు కాలనీ,ఎఫ్ కాలనీ మరియు డి కాలనీలో ఆయన పర్యటించారు. ఇళ్లు లేని పేద కుటుంబాలను కలిశారు. అర్హులైనా ఇల్లు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కందుల పుష్పలీల ఉషాదేవి ల పేర్లు మొదటి లిస్టులో వచ్చినప్పటికీ ఒంటరి మహిళ/ వృద్ధ మహిళ అనే కారణంతో చివరకు ఇల్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు.



ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లేదా విధివిధానాల్లో ఎక్కడా ఒంటరి/ వృద్ధ మహిళలు అనర్హులని చెప్పలేదని స్పష్టం చేశారు. అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ నాయకులు మరియు అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడి అర్హులైన పేదలకు ఇళ్ల ఇవ్వడంలో ఫెయిల్ అయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాపాలన అని చెప్పి, ప్రజలను దోచుకొనే పాలనగా మారిందన్నారు. తక్షణమే అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధితులను పరామర్శించారు. వారికి పండ్లు పంపిణీ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కోలుకున్న బాలస్వామి కుటుంబాన్ని కలిశారు. మెరుగైన వైద్య సహాయం కోసం హైదరాబాద్ లోని డాక్టర్లతో మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ఆపేయడంతో బాలస్వామి కూతురిని చదివించాలని, చదువు విషయంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. హై బీపితో బాధపడుతూ మంచానికే పరిమితమైన దౌలత్ కుటుంబాన్ని కలిసి వైద్యఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు తాజ్ మహమ్మద్ బాబా, మాజీ కౌన్సిలర్ మిన్హాజ్, జాక్, యూత్ నాయకులు కాశిపాక రాజు, మహిళా నాయకురాలు వరలక్ష్మి,కమల తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**సారంగాపూర్, జూన్ 25, సూర్య మెజర్ న్యూస్** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతు భరోసా నిధులను అందరి రైతులకు అందజేశామని కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్



మండల అధ్యక్షుడు నర్సయ్య అన్నారు. రైతు భరోసా విజయోత్సవ సంబరాలలో భాగంగా మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, సీనియర్ నాయకులు దశరథ రాజేశ్వర్.రాజ్ మహమ్మద్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి, అట్ల పోతారెడ్డి, మారుతి, విలాస్‌రావ్, నవీన్ రెడ్డి, ముత్యంరెడ్డి, లింగారెడ్డి, సత్యపల్‌రెడ్డి, లక్ష్మణ్, నారాయణ్‌రెడ్డి, శ్రీనివాస్, భోజన్న, పొత్తరెడ్డి, జగదీష్, సత్యం, మసీర్, సుమన్, నర్సారెడ్డి, నారాయణ్ రెడ్డి, మధుకర్, భూమారెడ్డి, పోతన్న, ప్రశాంత్, నాగోరావ్, సళ్ళ సాయన్న, లస్మన్న, రాము, శేఖర్, గంగన్న, మహేందర్, రాజేశ్వర్, దన్నింగ్ కృష్ణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**సోన్, జూన్ 24 సూర్య మేజర్ న్యూస్:** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ సాయన్న అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని సిద్దులకుంట గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్




మాదకద్రవ్యాలను సేవించరాదని, అనంతరం మాదకద్రవ్యాలు వాడడం వలన జరిగే అనర్థాలు, నష్టాల గురించి స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజ్ కుమార్, రవి, కీర్తన, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి పనిచేయాలి

**శ్రీరాంపూర్ జూన్ 24 సూర్యా మేజర్ న్యూస్:** జనరల్ మేనేజర్ సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘు కుమార్ ఎస్ఆర్పి ఓసిపి 2 విస్తరణ ప్రాజెక్టులోని ఓబీ కాంట్రాక్టు కంపెనీ జివిఆర్ ఆఫ్-లోడింగ్ ఉద్యోగులకు భద్రత అవగాహన తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఉపరితల గనిలోని జివిఆర్ ఆఫ్ లోడింగ్ ఉద్యోగులకు భద్రత అవగాహన కల్పించడానికి రావడం జరిగిందని, శ్రీరాంపూర్ ఉపరితల గనిలో పనిచేస్తున్న ఓబి కాంట్రాక్టు కంపెనీ వారికి రక్షణ అవగాహనలో భాగంగా వారికి రక్షణ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్ల ధరించడం వలన కలిగే లాభాలను వివరించడం జరిగిందని, అలాగే ఉపరితల గనిలో పనిచేస్తున్న టిప్పర్ ఉద్యోగులు తప్పనిసరిగా హెల్మెట్, షూస్, రేడియం జాకెట్



విధిగా ధరించవలెనని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలని, అలాగే వాహనాన్ని నడపడానికి ముందే బ్రేకింగ్ సిస్టం పని చేయుచున్నది లేనిది నిర్ధారించుకోవాలని, హాల్ రోడ్డు పై బెర్మ్ సరిగా ఉండునట్లు చూసుకోవాలని, అలాగే విధి నిర్వహణలో ట్రిపుల్ బి ని పాటించాలని చెప్పారు. బి అంటే బెల్ట్, బి అంటే బ్రేక్, బి అంటే బెర్మ్ అని తెలియజేసారు. అలాగే రాబోవు వర్షాకాలంలో ఉపరితల గనులు నీరు నిలవకుండా చూసుకోవాలని నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు పంపుల ద్వారా బయటికి పంపించివేయాలని రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, గని మేనేజర్ ఐ శ్రీనివాస్, గని రక్షణాధికారి శ్రీధర్, జివిఆర్ ఆఫ్ లోడింగ్ ఇంచార్జ్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుపడ్డ పంచాయతీ కార్యదర్శి

**దస్తురాబాద్,జూన్ 24 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని గొడిసిర్యాల గ్రామపంచాయతీ కార్యదర్శి శివకృష్ణ లంచం తీసుకుంటూ అవినీతి అధికారులకు చిక్కాడు. గ్రామంలోని ఒక యువకుని వద్ద వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం 15,000 రూపాయలను లంచం గా ఇవ్వాలని కార్యదర్శి డిమాండ్ చేయగా సదరు యువకుడు 12,000 రూపాయలను చెల్లించడానికి ఒప్పందం కుదుర్చుకొని మంగళవారం రోజున స్థానిక గ్రామ నర్సరీ లో పంచాయతీ కార్యదర్శి శివకృష్ణకు లంచం ఇస్తున్న సమయంలో అవినీతి నిరోధక శాఖ ఆదిలాబాద్ డీఎస్పీ మధు వారి సిబ్బందితో కలిసి పట్టుకున్నట్టుగా తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మధు మాట్లాడుతూ పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి నీ నేర నిరూపణ జరిగిన తరువాత ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని తెలియజేశారు. ఒకవేళ ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం అడిగినట్లైతే ప్రజలు తెలంగాణ అవినీతి నిరోధకశాఖ వారి టోల్ ఫ్రీ నంబర్ 1064 కు దయచేసి సమాచారం ఇవ్వాలని అంతే కాకుండా వివిధ సామాజిక మాధ్యమాలయిన వాట్సాప్ (9440446106) ఫేస్బుక్ (తెలంగాణ ఏసీబీ) వెబ్ సైట్ తెలంగాణ అనీశా ద్వారా కూడా సంప్రదించ వచ్చునని పిర్యాదుదారుల/బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.



సూర్య
www.suryaa.com

## మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలి

**నస్పూర్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:**

గంజాయి, డ్రగ్స్, వంటి మత్తు పదార్థాలపై, విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని, వాటికి దూరంగా ఉండాలని, నస్పూర్ ఎస్సై యు ఉపేందర్ రావు అన్నారు. ఆంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం లో



భాగంగా, మంగళవారం నస్పూర్ తీగల్పహాడ్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో, మత్తు పదార్థాలపై, అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసలై విద్యార్థులు, భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు. మీ కాలనీ, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే, పోలీస్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1905 కి కూడా కాల్ చేయవచ్చునని అన్నారు. సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంటాయని అన్నారు.



## రైతు భరోసా సంబురాలు

**దస్తూరాబాద్,జూన్ 24 సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల బ్యాంక్ ఖాతాలలో రైతు భరోసా డబ్బులు వేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం రోజున



దస్తూరాబాద్ మండల%శీ%లోనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు , రైతులు మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు గుండా నరేష్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసిన ఘనత తెలంగాణ ప్రజా ప్రభుత్వానిదని.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భాంధవుడు అని కొనియాడారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామడుగు శైలజా రమేష్ రావు ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండ నరేష్, తాజా మాజీ ఎంపీపీ సింగారి కిషన్, రంజిత్, భుమేష్, శ్రీనివాస్, శరత్ రెడ్డి, శివయ్య, వెంకన్న, రాజేందర్, సురేందర్, కిరణ్, కోమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు కనబడుటలేదు

**సోన్, జూన్ 24 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన నక్క రమేష్, (15 ) అనే బాలుడు ఈనెల 17 వ తేదీన తన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని, ఎక్కడ వెతికిన దొరకలేదని తన తల్లి అయినా నక్క ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోన్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని తెలిపారు.



## పాత్రికేయులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన
# కాంగ్రెస్ నాయకుడిని చర్యలు చేపట్టాలి
### - బీఆర్ఎస్ నాయకులు రవీందర్

**మందమర్రి, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:**

వాస్తవాలను వెలుగులోకి తెచ్చే విలేకరులపై సోషల్ మీడియాలో అహంకార పూరితంగా రెచ్చిపోయి జర్నలిస్టులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకునిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ పట్టణ నాయకులు జె రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ పట్టణ పాత్రికేయులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకి రాజకీయ నాయకులకు మధ్య వారధిగా వ్యవహరిస్తున్న విలేఖరులకి రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయులు అందరూ కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటని, వెంటనే కేసు నమోదు చేయాలన్నారు. పోలీసులు అధికార పార్టీ నాయకుల కోసం కాకుండా ప్రజల రక్షణ కోసం విధులు నిర్వహించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇష్టారీతిన వ్యవహరించడంపై రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖల మంత్రి వివేక్ స్పందించి తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని కోరారు. లేని పక్షంలో జర్నలిస్టుల నుండి వ్యతిరేకత ఎదుర్కోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, సీనియర్ నాయకులు ఓ రాజశేఖర్, మద్ది శంకర్, ఎండీ అబ్బాస్, బండారి సూరిబాబు, నలువల సమ్మయ్య, కొంగల తిరుపతిరెడ్డి, బర్ల సదానందం, మల్లేష్, తోట సురేందర్, కనకం రవీందర్, ఎండి ముస్తఫా, పూసాల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన
# నాయకుడిని పార్టీ నుండి బహిష్కరించాలి

- అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వార్తలు బహిష్కరిస్తున్నాం
- నల్ల బ్యాడ్జీలు ధరించి పాత్రికేయుల నిరసన
- జర్నలిస్టులకు మద్దతుగా నిలిచిన టిబ్ల్యూజెఎఫ్

**మందమర్రి, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:**

సోషల్ మీడియా వేదికగా పాత్రికేయులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు పైడిమల్ల నర్సింగ్ ను పార్టీ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మందమర్రి పట్టణ పాత్రికేయులు నల్లబాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిబ్ల్యూజెఎఫ్ యూనియన్ మద్దతుగా నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిబ్ల్యూజెఎఫ్) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా కొనసాగుతున్న పాత్రికేయ వర్గంపై అధికార పార్టీ నాయకులు దాడులు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజా ప్రతినిధుల మెప్పుకోసం ప్రభుత్వ ఆస్తులపై ఇష్టారీతిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడమే కాకుండా దీనిపై వార్త రాసిన సూర్య రిపోర్టర్ పై, అలాగే పట్టణ పాత్రికేయులపై సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ లో ఇష్టారీతిన పోస్టులు చేయడంపై ఆయన తీవ్రంగా మడిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రౌడీ షీటర్లు యథేచ్ఛగా రెచ్చిపోతున్నారని, మితిమీరి ప్రవర్తిస్తున్నారని, వారి చర్యలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, మంత్రి వివేక్ స్పందించి, నేర చరితులకు పార్టీలో సముచిత స్థానం కల్పించవద్దని, ఇలాంటి వారిపై చర్యలు చేపట్టకపోతే పార్టీకి నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. అధికార పార్టీ నాయకుల తీరు ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని ముప్పని దీనిపై కాంగ్రెస్ అధిష్టానం కఠిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పాత్రికేయులు మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలు ఉన్నాయని విలేకరులపై ఇష్టారీతిన విరుచుకు పడితే సహించేది లేదని స్పష్టం చేశారు. మంత్రి ఇట్టి విషయంలో జోక్యం చేసుకుని ఆయనను వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసే వరకు పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వార్తలు బహిష్కరిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. పత్రికా వ్యవస్థపై ఇష్టానుసారం వాట్సప్ వేదికగా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు కామెర వెంకటస్వామి, శానగొండ శ్రీనాథ్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాండ్ల సంజీవ్, కోశాధికారి బూర్ల రాజకుమార్ లతో పాటు పట్టణ పాత్రికేయులు పాల్గొన్నారు.



